19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 14 మార్చి 2025 | పేజీలు : 8

## హోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** హోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ , డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అధిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, గొడవలు పడినా, అసత్య ప్రచారంచేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,మహిళలను వేదింపులకు గురిచేసిన కఠినచర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## పదేళ్లలో బిఆర్ఎస్ చేయని పని మేము చేసి చూపిస్తున్నాం

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 13 :** పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు బి ఆర్ ఎస్ పట్ల వ్యంగ్యంగా నవ్వారు కాబట్టే మీరు అక్కడ ఉన్నారని మేము ఇక్కడ ఉన్నామని ఈ విషయాన్ని మర్చి పోవద్దని శ్రీధర్ బాబు అన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి స్పీకర్ ని బెదిరించేలా మాట్లాడడం సరికాదని ఇది సభను అవమానించేలా ఉందని ప్రజలు దీని గమనిస్తున్నారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకొని చెప్పాలని శ్రీధర్ బాబు అన్నారు. మంత్రిగా పనిచేసిన అనుభవంతో సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం అంతేగాని ఏదో మాట్లాడాలి కదా అని మా ప్రభుత్వం పై బురద చల్లడం సరికాదని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ సభ్యులు మాపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. సభను హుందాగా నడిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది సభా సంప్రదాయాలను పాటిస్తున్నాం మీరు కూడా పాటించాలి అప్పుడే సభ సజావుగా సాగుతుందని శ్రీధర్ బాబు అన్నారు.బిఆర్ఎస్ నాయకులు సభకు అడ్డు తగలకుండా సజావుగా నడిపేలా ప్రతి ఒక్కరు సహకరించాలని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రాజ్యమేలుతున్న అవినీతి

◆న్యాయస్థానాల తీర్పులను అమలు చేయని అధికారులు

◆గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టరేట్ వరకూ అంతా నిర్లక్ష్యమే....?



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అవినీతే రాజ్యమేలుతుందని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అధికారులంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును, వారి అవినీతికి అద్దం పడుతున్న తీరును ఆయన విలేఖరులకు వివరించారు. ఏకంగా జిల్లా ఉన్నతాధికారులే న్యాయస్థానాల తీర్పులను కూడా గౌరవించడం లేదన్నారు. వాటిని అమలు చేయడం లేదన్నారు. డబ్బులు వెదజల్లిన వారికి మాత్రం క్షణాల్లో, గంటల్లోనే కావలసిన పత్రాలు అన్నీ జిల్లా ఉన్నతాధికారులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానాల జడ్జిమెంట్లను,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను, సమాచార హక్కు చట్టాన్ని, సమాచార కమీషన్ తీర్పులను కూడా ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఏ కార్యాలయంలో చూసినా అంతా అవినీతే, అంతా నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనబడుతుందన్నారు. పైసలు ఉన్నోడిదే రాజ్యం అన్నట్లు జిల్లా వ్యాప్తంగా పాలనా వ్యవస్థ కొనసాగుతుందన్నారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పైగత డిసెంబర్ 6న లోకాయుక్త న్యాయస్థానం నుండి తీర్పు వెలువడిందన్నారు. బాధ్యులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యక్షంగా నిధుల దుర్వినియోగాన్ని పరిశీలించి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ను లోకాయుక్త ఆదేశించినా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. సుమారు వంద రోజులు కావస్తున్నా... బుజువైన నిధుల దుర్వినియోగం పై, లోకాయుక్త జడ్జిమెంట్ పై జిల్లా కలెక్టర్ కూడా చర్యలు తీసుకోక పోవడం శోషనీయం అన్నారు.ఇందులో పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో అనేక మంది అధికారులు కూడా బాధ్యులుగా ఉన్నారని తెలిపారు. న్యాయస్థానం తీర్పు ప్రకారం వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. కోట్ల కొద్ది ప్రజా ధనం విచ్చల విడిగా దుర్వినియోగం అయితే కూడా ఈ జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. బుగ్గారం మండలం గోపులాపూర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ద్వారా మద్యం దళారులు విచ్చల విడిగా నిత్యం వేలాదిగా, నెలకు లక్షల్లో, ఏడాదికి కోట్లల్లో... పేద, మధ్య తరగతి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. అనేక ఫిర్యాదులు చేసినా జిల్లా కలెక్టరేట్ వరకు ఉన్నతాధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడం చాలా

2లో

## పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆100% ఆస్తి పన్ను వసూలు చేయాలి

◆గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

◆పంచాయతీ రాజ్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

◆పంచాయతీ కార్యదర్శుల పని తీరు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 13 :** గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100% వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని, ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల

2లో

## దివ్యాంగుల ప్రయోజనాల కోసం యు.డి.ఐ.డి కార్డు

◆కార్డులపై దివ్యాంగులకు అవగాహన కల్పించాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 13 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వివిధ రకాల ప్రయోజనాలు పొందేందుకు యు.డి.ఐ.డి కార్డు ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో యుడిఐడి కార్డులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్నవాళ్లు తిరిగి యు డి ఐ డి లో దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అన్నారు. వారికి ఆన్లైన్ నందు యు డి ఐ డి కార్డు జనరేట్ చేయబడి పోస్టులో నేరుగా వస్తుందని తెలిపారు. కొత్తగా సదరం కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు మాత్రమే యూ డి ఐ డి పోర్టల్ నందు ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. www.swavlambancrad.gov.in పోర్టల్ నందు దరఖాస్తు చేయాలని తెలిపారు. మొత్తం 21 రకాల అంగవైకల్యం ఉన్నవారికి కార్డు జారీ అవుతుందని అన్నారు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తును అధికారులు పరిశీలించి, వైద్య పరీక్షలు నిర్వహించి కార్డు

2లో

# ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు పటిష్ట కార్యాచరణ

**-పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల/మెట్ పల్లి, మార్చి 13:** మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం కోరుట్ల,మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో అత్య ధికంగా ఇంటి పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాళ్లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కోరుట్ల పట్టణంలో 80 శాతం ఇంటి పన్ను వసూలు అయిం దని,ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ ఉపయోగించుకొని అందరూ ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలి ఎవరైతే ఫ్రీ చెల్లించి రెగ్యులర్ చేసుకుంటారో వారికి వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. కోరుట్ల పట్టణంలో 46 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, మిగతా వారిని కూడా ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం – 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100 శాతం పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు,వార్డు అధి కారులకు సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని అర్బన్ ప్రైమరీ యూపీహెచ్ఎస్సి హెల్త్ సబ్ సెంటర్ పనులను అధికారులతో కలిసి పరిశీలిం చారు.ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను త్వరిత గతన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.మెట్‌పల్లి పట్టణ శివారులో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ స్థలం సేకరణ పనులను ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి పరిశీలిం చారు.ప్రజలకు అనుగుణంగా ఉండే స్థలంలో నిర్మాణం చేపట్టాలని అధికారు లకు ఆదేశించారు.ఈ కార్య క్రమంలో ఆర్డీవోలు, జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ మున్సి పల్ కమిషనర్లు,రామకృష్ణ మోహన్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని,రీ – అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుం దని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాల లు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నా మని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ధ పెట్టాలని అన్నారు.రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని,ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు.గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25% రీబెట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యమేలుతున్న అవినీతి

**మొదటి పేజీ తరువాయి...**

విచారకరమన్నారు. గత అక్టోబర్ 28న, నవంబర్ 4న, ఆ తర్వాత మరోసారి స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రజా వాణిలో పిర్యాదు చేసినా పట్టించు కోక పోవడం, ఎలాంటి చర్యలు తీసుకో కపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన జిల్లా అధికార యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. కల్తీ మద్యం, నాసిరకం మద్యం ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం పై స్వయంగా జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా చర్యలు లేవంటే....ఇక జిల్లాలో ఎలాంటి పాలన కొనసాగుతోందో... చెప్పకనే చెబుతోంద న్నారు. ప్రభుత్వంతో కలిసి ఉన్న ఉద్యమ కారుల పోరాటానికే న్యాయం చేయని జిల్లా అధికార యంత్రాంగం ఇక సామాన్యులకు ఏమి న్యాయం చేస్తుందని ఆయన పలు అనుమానాల ను, పలు ఆరోపణలను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా పాలనా యంత్రాంగం వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోక పోతే ప్రజలందరినీ ఏకం చేసి నిరసనలతో కూడిన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. అవినీతి – అక్రమాల పాలన అంతం కోసం, జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడడం కోసం రాబోయే జిల్లా కలెక్టర్ ప్రజావాణి లలో అర్ధ నగ్న ప్రదర్శనలతో కూడిన ఉద్యమాలు ప్రారంభం చేస్తామని ఆయన హెచ్చరించారు. జి.పి. నిధుల దుర్వినియోగం, గోపులాపూర్ వైన్స్ లో జరుగుతున్న మద్యం దళారుల దోపిడీలో రాజకీయ నాయకుల హస్తం కూడా ఉందని తెలిసిందన్నారు. వారి హస్తం ఉన్నది గనుక నిజమే అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పక తప్పదు అని చుక్క గంగారెడ్డి హెచ్చరించారు.

# దివ్యాంగుల ప్రయోజనాల కోసం యు.డి.ఐ.డి కార్డు

**మొదటి పేజీ తరువాయి...**

మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్డు పోస్టులో దరఖాస్తుదారు ఇంటికి నేరుగా వస్తుందని అన్నారు. కార్డు కోసం వ్యక్తిగతంగా ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్ పై అవగాహన లేని వాళ్ళు మీ సేవ సెంటర్ లోనూ దరఖాస్తు సమర్పించ వచ్చని సూచించారు. యూ డి ఐ డి



కార్డు మంజూరు కోసం ఎవరికీ సొమ్ము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. కార్డు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 9490881098 కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. యూ డి ఐ డి కార్డుల పట్ల దివ్యాంగ సంఘాల నాయకులు ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, డి ఆర్ డి ఓ శ్రీధర్, డీఈవో జనార్ధన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, మీసేవ సెంటర్ల నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో కామదహనం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 13 :** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని చావిడి వద్ద కామ దహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షులు రాంబాబు, ఎల్మీ రవి,దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, చాడ సురేష్, కోట కిరణ్ కుమార్, దొంతుల సంతోష్, చకినం కేదార్నాథ్, చింత లవ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ దంపతులకు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 13 :** మెట్ పల్లి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం మెట్ పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ దంపతులను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా ఇమ్మడి శ్రీనివాస్



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 13 :** ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా న్యాయవాది ఇమ్మడి శ్రీనివాస్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ 209 ద్వారా ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా నూతన ఏ జి పి నియామకం పట్ల బార్ అసోసియషన్ అధ్యక్షులు రౌత్ రాజేష్, ఉప అధ్యక్షులు రామడుగు రాజేష్, ట్రెజరీ జజాల రమేశ్,స్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, అలుక వినోద్,గడ్డం లింగారెడ్డి, న్యాయవాదులు సుంకె రాజు, కలమడుగు కీర్తి లు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రూపు 2లో 155 ర్యాంక్ సాధించిన ధర్మపురి వాసి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 13 :** ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామానికి చెందిన రేణు మోహన్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 155 ర్యాంకు, బాసర జోన్లో 11 వ ర్యాంకు, బిసి డి కేటగిరి లో 3 వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం నిజామాబాద్ బిసి సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తుమ్మెనాల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వరకు ధర్మపురి లో ఇంటర్, కరీంనగర్ లో ఎస్ఆర్ఆర్ కాలేజ్ డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేసారు. గ్రూప్ 2 కు ఎంపిక కావడం పట్ల తల్లితండ్రులు, స్నేహితులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మపురిలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం...

## -ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు





**రామ కిష్టయ్య సంగన భట్ల**

శివకేశవుల సన్నిధి, భక్తుల పాలిటి పెన్నిధిగా రాష్ట్రంలో పేరెన్నికగన్న హరిహర క్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ (యోగ, ఉగ్ర), శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకల్లో ఎత్తుకుని, మూటాముల్లె నెత్తిన ఉంచుకుని జానపద బాణీలలో పాటలు పాడుకుంటూ క్షేత్రానికి అరుదెంచి, పవిత్ర గోదావరినదిలో మంగళ స్నానాలను ఆచరించి దైవ దర్శనాలకు బారులుతీరి వివిధ ఆలయాల ముందు వేచియు న్నారు. అనంతరం ప్రత్యేక పూజాదులలో పాల్గొని స్వామికి పట్టెనామాలు, కోరమీసాల సమర్పణ, కోడె మొక్కు ఆదిగా మొక్కులు చెల్లించు కున్నారు. తల నీలాలు సమర్పించుకున్నారు. దేవస్థాన ఆస్థాన పౌరోహితులు కందాళై పురుషోత్తమా చార్యులు, వేదపండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ,ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నరసింహమూర్తి, రమణా చార్య, వివిధ అర్చకుల ఆధ్వర్యంలో దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక అర్చనలు చేశారు. మధ్యాహ్నం దేవాలయాలలో అళ్వారులకు బలిప్రదానం, అష్ట దిక్పాలకులకు బలిప్రదానం, రాగ తాళ యుక్తంగా నిర్వహించారు. పట్టణ పురవీధులగుండా అందంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఊరేగించారు. సుదర్శన, విశ్వక్సేన యాగం, సర్వదే వతా ఆవాహనయాగం, గరుడహోమం, వ్యాహృతి హోమాలు, బలి ప్రదాన హారతి, మంత్రపుష్పాది భగవత్సేవా కార్యక్రమాలను భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. వేలాది మంది భక్తులు టిటిడి కల్యాణ మండపంలో దేవస్థానం పక్షాన నిర్వహించిన ఉచిత అన్నదానాన్ని వినియోగించుకున్నారు. ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శ్రీయోగా నంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల తెప్పోత్సవ, డోలో త్సవాలు ఈనెల 14, 15, 16 తేదీలలో జరగనున్నాయి.

**అలరించిన హరికథా గానం**

దేవస్థానంలో శేషప్ప కళా వేదికపై ప్రముఖ హరికథకులు శ్రీ రాభట్టర్ భాగవతార్ చే నిర్వహించ బడిన రుక్మిణీ కల్యాణం హరికథ అలరించింది.

# అవినీతి, రాజకీయాల రహితంగా దేవస్థానం

## -లక్ష్మీ నరసింహునిపై ట్రస్టు బోర్డు చైర్మన్ ప్రమాణం



**రామ కిష్టయ్య సంగన భట్ల**

నవనారసింహ క్షేత్రాలలో ఒకటిగా భాసిల్లుతున్న సహస్రాబ్దుల పౌరాణిక చారిత్రక, ఐతిహాసిక నేపథ్యాన్ని కలిగి ఉన్న ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో అవినీతి, రాజకీయాలకు తావు లేకుండా కృషి చేయ గలమని ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్ దైవ సాక్షిగా ప్రమాణం చేశారు.రాష్ట్ర దేవదాయ శాఖ ఉత్తర్వుల సంఖ్య జీ ఓ నెం.76 తేదీ 11.03.2025 మరియు దేవాదాయ కమిషనర్ ఉత్తర్వులు సంఖ్య ఎఫ్ 5/ 694/ 2024 తేదీ 12.3.2025 ద్వారా నియమిత కమిటీలో సీనియర్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య నేత జక్కు రవీందర్, ఎదులాపురం మహేందర్, బా దినేని సత్యనారాయణ, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, మందుల మల్లేష్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్, సంబెట తిరుపతి,దాసు మల్లేష్, వొజ్జల సౌజన్య,కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్ లతో కూడిన 13 మందితో పాటు ఉప ప్రధాన అర్చకులు నేరెల్ల శ్రీనివాసా చార్య సభ్యులు ఉన్నారు.ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం గురువారం దేవస్థానంలో శేషప్ప కళా వేదికపై, ఈఓ శ్రీనివాస్ సంకటాల నిర్వహణలో... కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ నూతన ధర్మ కర్తలతో ప్రమాణం చేయించారు. 13మంది సభ్యులతో పాటు ఉప ప్రధాన అర్చకులు నేరెల్ల శ్రీనివాసా చార్య ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణం చేశారు. అనంతరం ధర్మకర్త కొమిరెల్లి పవన్ ప్రతిపాదించి, నేదునూరి శ్రీధర్ బలపరిచిన అభ్యర్థి జక్కు రవీందర్ ధర్మ కర్తల మండలి చైర్మన్ గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ...తమపై విశ్వాసం ఉంచి, భగవత్ సేవ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు, సహకరించి ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయక, ఇలాంటి మచ్చ రానీయకుండా, దేవస్థానం అభివృద్ధికి అహరహం శ్రమించి, ప్రగతి పథంలో నడిపేందుకు కంకణ ధారులమై ఉన్నా మన్నారు. దేవస్థానం పక్షాన చైర్మన్, ధర్మ కర్తలను సన్మానించారు. దైవ దర్శనాలు చేయించి, ప్రసాదాలు అందజేశారు. చైర్మన్ ఛాంబర్ లో ఉచిత ఆసనాలలో ఆశీనుల గావించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతలు తరలి వచ్చారు. చైర్మన్ ధర్మ కర్తలను వ్యక్తిగతంగా పలువురు అభినందించి, సన్మానించారు.



# భర్త వేధింపులు భరించలేక..గొడ్డలితో నరికి చంపిన భార్య..



**చురకలు విలేఖరి,మేడిపల్లి మార్చి 13 :**

మద్యానికి అలవాటు పడిన భర్త నిత్యం వేధించడంతో వేధింపులను భరించలేక భర్తను గొడ్డలితో నరికి చంపిన ఘటన మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన తాలూకా రాజన్న 55,గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడి తన భార్య లక్ష్మి తో గొడవ పడుతుండేవాడు.. ఈ క్రమంలో నెలరోజుల క్రితం తన భార్యతో గొడవపడి ఆమెను కొట్టగా ఆమె తలకు చేయికి తీవ్ర గాయాలయ్యాయి.. గత రాత్రి సమయంలో మృతుడు తాలూకా రాజన్న కొండాపూర్ గ్రామంలోని తన ఇంట్లో నిద్రిస్తుండగా.. భార్య తాలూకా లక్ష్మీ భర్త ప్రతిరోజు తాగి వేధిస్తుండగా అట్టి వేధింపులు భరించలేక నిద్రిస్తున్న భర్త మెడపై గొడ్డలితో నరికి చంపింది.. మృతుడి చెల్లెలు సంఘ శారద ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యాంరాజ్ కేసు నమోదు చేయగా కోరుట్ల సీఐ బి,సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కొడుకులు,ఒక కూతురు సంతానం పెద్దకొడుకు,కూతురికి వివాహాలు జరగగా చిన్న కొడుకు ప్రస్తుతం గల్ఫ్ దేశంలో ఉన్నాడు.

## ఇంటిపన్ను వసూళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మార్చ్ 13 :** ఈరోజు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మెట్ పల్లి పట్టణంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూళ్లను పరిశీలించారు కలెక్టర్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి కట్టాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు అనంతరం అర్బన్ కాలనీలోని హెల్త్ సెంటర్ కొరకు స్థల పరిశీలన చేసినారు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి ఆనంద్ గౌడ్‌కి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మార్చ్ 13 :** ఈరోజు గీతా పారిశ్రామిక సంఘం మెట్ పల్లి మరియు సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్ మరియు సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్ అధ్యక్షతన ఇటీవల మెట్పల్లి అసిస్టెంట్ స్టేషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లపల్లి ఆనంద్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్, సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ జిల్లా అధ్యక్షులు చెట్ల పెల్లి చంద్రశేఖర గౌడ్ ,చేపూరి శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్,జుంగుల మారుతి గౌడ్, పూదారి శ్యామ్ గౌడ్, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్,ముంజ సత్యనారాయణ ,మాదాస్తు శంకర్, వన్నెల శ్రీనివాస్,పొన్నం శ్రీనివాస్, ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, మాదాస్తు రాజు ,సుద్దాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు పంపిణీ



**చురకలు విలేఖరి,మెట్ పల్లి , మార్చ్ 13 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్టుపల్లి బాలికల ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు.లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు లైన్స్ క్లబ్ ద్వారా పంపిణీ జరుగుతుందని అలాగే ఇతరత్రా సేవల్లో లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, రఘుపతిరావు ,మహాజన శివకుమార్ ,ఇల్లెందుల వెంకటేశ్వర్లు ,మర్రి భాస్కర్ ,వేల్మల శ్రీనివాసరావు చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా చర్యలు కార్మికులు పాటించాలి

**-54వ ప్రపంచ సేఫ్టీ దినోత్సవం**
**-క్రికెట్ కామెంట్ కామెంటేటర్ మహావాది విజయ్ కుమార్,కాళేశ్వరం ప్రాజెక్టు ఇంచార్జ్ ఎలిశెట్టి వెంకటేశ్వర్లు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 13 :** ప్రాజెక్టులలో కంపెనీల్లో అలాగే పరిశ్రమల్లో భద్రత చర్యలు పాటిస్తూ కార్మికులు తప్పనిసరిగా పాటించాలని ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ మహావాది విజయ్ కుమార్ అన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులో నిర్వహించిన 54వ ప్రపంచ సేఫ్టీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అదితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో జరుగుతున్న అభివృద్ధికి కార్మికులే మూలాధారమని వారు జాగ్రత్తగా విధులు నిర్వహిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులో నిర్మిస్తున్న సమయంలో ఇంజనీర్లు, అధికారులు మెంటల్ గా పనిచేస్తే కార్మికులు ఫిసికల్ గా సేవలు అందిస్తారని ఆయన కొనియాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఇంచార్జ్ ఎలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్న అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి పెద్ద భారీ ప్రమాదం జరుగకుండా పనులు పూర్తి కావడంలో సేఫ్టీ ఇంజనీర్స్ తీసుకున్న జాగ్రత్తలే ప్రధానమని ఆయన తెలిపారు. సేఫ్టీ దినోత్సవాలు నిర్వహిస్తున్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ప్రాజెక్టు అధికారులు ప్రశాంత్, ప్రవీణ్, దిలీప్, పూజిత్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సేఫ్టీ విధులు పాటిస్తూ కృషి చేసినందుకు వారిని అభినందించారు. సంవత్సర కాలంలో సేఫ్టీ అమలుపరచడంలో భాగంగా గుప్త, రామారావు, సంజీవ్ లకు బహుమతులు అందజేశారు. వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. క్రికెట్‌లో సివిల్ టీం విన్నర్స్ కెప్టెన్ పుజీత్, రన్నర్స్ గా ఏ ఎం జి టీం కెప్టెన్ ప్రవీణ్ అలాగే క్విజ్ పోటీల్లో జెయింట్ విన్నర్స్‌గా రామారావు, రాకేష్,చందులు బహుమతులు అందుకున్నారు.

## మార్చి 16న జరిగే సిపిఎం బైక్ ర్యాలీ

# విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** మార్చి 16న జరిగే సిపిఎం పార్టీ విస్తృతస్థాయి కరపత్రం ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి సిపిఎం శాఖ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ముశం రమేష్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లో నెహ్రూ నగర్ భవాని ఫంక్షన్ హాల్ సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు గారు ముఖ్య అతిథులుగా హాజర్ అవుతున్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గారు ఎన్నికైన తర్వాత తొలిసారిగా సిరిసిల్లకు వస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలకడంలో భాగంగా తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద నుండి వందలాది మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా మేధావులు ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని జయప్రదం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ సమావేశంలో రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లాలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న అటు ప్రభుత్వంగానే. కేంద్రంలో అధికారంలో ఉన్నఎంపీ బండి సంజయ్ గాని ప్రతిపక్షంగా ఉన్న ఎమ్మెల్యే కేటీఆర్ గానీ పట్టించుకోవడం లేదు. నియోజకవర్గ ప్రజలసమస్యలను గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ప్రజలను బలి చేస్తున్నారు.ఎంపీగా ఉండి కేంద్రమంత్రిగా ఉండి ఒక పైసా పని కూడా మన నియోజకవర్గకీ చేయలేకపోతున్నారు లక్షలాది మందికి ఉపయోగపడే ఈఎస్ఐ హాస్పిటల్ ను కట్టించడం కోసం కేంద్రం నుండి నిధులు మంజూరు చేయించే సత్తా కూడా బండి సంజయ్ గారికి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ. సిపిఎం మండల కార్యదర్శి.గొర్రె మల్లేశం. సిపిఎం నాయకులు పిట్ల ఎల్లయ్య. అందే సాయిలు మాచర్ల మల్లేశం సింగిరెడ్డి వేణు లక్ష్మణ్ కుమ్మరి సత్తయ్య. పల్లె కోండ చారి కుమ్మరి శేఖర్ దాసర మధు దాసరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బకాయిలను చెల్లించకుంటే మెరుపు ధర్నా చేపడుతాం

**-పవన్ అప్లైన్స్ యజమాని లక్షల్లో అద్దె చెల్లించాల్సి ఉన్న బుకాయించడం సిగ్గుచేటు**
**-అద్దె వసూలు చేయడంలో వక్ఫ్ అధికారులు విఫలమయ్యారు**
**-సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ మొహసీన్ హెచ్చరిక**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 13 :** నగరంలోని నడిబొడ్డున ఉన్న మదీనా షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షట్టర్లకు సంబంధించిన సంబంధిత బకాయిలను వసూల్ చేయడంలో వక్ఫ్ అధికారులు విఫలమయ్యారని సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ మొహసిన్ ఆరోపించారు.అధికారుల నిర్లక్ష్యంతో, షట్టర్ల అద్దె బకాయిలను వసూలు చేయడంలో వక్ఫ్ అధికారులు సీత కన్ను వహించారని విమర్శించారు అధికారుల వైఖరికి నిరసనగా నిరసన చేపడుతామన్నారు షట్టర్లలో అద్దెకు ఉంటున్న కిరాయిదారులు సైతం నిర్ణయిత సమయంలో హద్దులు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మదీనా షాపింగ్ కాంప్లెక్స్ మడిగ నెం, 26,27 పవన్ అప్లైయన్స్ యజమాని రవి పేరున 622.5 చదరపు మీటరు గల మలిగీ నుంచి బోర్డుకు రూ.25,44,350 కిరాయి బాఖీ చెల్లించాల్సి ఉండగా నొటిసు ఇచ్చారన్నారు. చోద్యం ఏమిటంటే, వక్ఫ్ బోర్డు నొటిస్ జారీచేసి దాదాపు 2 సంవత్సరాలు గడిచిన, నేటివరకు, మదీనా కాంప్లెక్స్ కరీంనగర్ యొక్క షట్టర్ అద్దెదారు నుండి బకాయిలను చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఈ ఆందోళన కార్యక్రమాలకు బీజం వేసిందన్నారు. బకాయి దారుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు లేదా స్వీకరించ బడలేదు.మదీన షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షట్టర్ల యజమాని దగర నుంచి కిరాయి బకాయి వెంటనే వసులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఏ మొహసిన్ మదీనా షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు లక్షల్లో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ చెల్లించకుండా బుకాయిస్తున్నా పవన్ రవి షట్టర్ ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## కవితక్క జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



**చురకలు విలేఖరి,మెట్ పల్లి మార్చ్ 13 :** పట్టణంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితక్క జన్మదిన వేడుకలు.జన్మదిన సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో. రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు ఎండి జావిద్. కొండ యుగంధర్ పోతారం రమేష్. మహిళా నాయకులు. లత రాధా మరియు తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన కల్లూరు మోడల్ స్కూల్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,మార్చ్,13 :** కోరుట్ల మండలం కల్లూరు మోడల్ స్కూల్ విద్యార్థులు పీఎం ట్విన్నింగ్ స్కూల్స్ ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ ను సందర్శించడం జరిగింది. ట్విన్నింగ్ స్కూల్స్ ముఖ్య ఉద్దేశ్యం అయినటువంటి నాలెడ్జ్, బెస్ట్ ప్రాక్టీసెస్ షేరింగ్, విద్యార్థుల్లో పరిశీలనాశక్తి పెంపొందించడం మొదలైన అంశాలతో పాటుగా లాంగ్వేజ్ వర్డ్ రూమ్, లైబ్రరీ, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కిచెన్ గార్డెన్, వర్మి కంపోస్ట్ గురించి విద్యార్థులకు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో కల్లూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భీమనాతి మోహన్, ఉపాధ్యాయులు జి. రాజ్ కుమార్, ఎస్. రాజేందర్, ఎస్. శ్రీకాంత్, ఆనంద్,వినయ్‌లు పాల్గొని, సంతోషం వ్యక్తపరిచారు.తెలంగాణ మోడల్ స్కూల్-కండ్లపెల్లి ప్రిన్సిపల్ సరితా దేవి,టీచర్స్ నగేష్,ప్రవీణ్,శివకృష్ణ,రాజశేఖర్ ఉపాధ్యాయులందరినీ ప్రశంసిస్తూ ఇంతటి అద్భుతమైన అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మార్చి 13 :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించక పోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న ఫీసు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుంధారపు రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్, జశ్వంత్ , ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో నూతనంగా రాచర్ల బాకురుపల్లె సేవాలాల్ తండా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అదనంగా మరో రెండు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం గవర్నర్ కు సిఫారసు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం పంపిన బిల్లు గవర్నర్ ఆమోదించడంతో మరో రెండు గ్రామ పంచాయతీలకు మండలంలో అవకాశం ఏర్పడిందన్నారు. ఈ మధ్యకాలంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఆలస్యం కాగా ఎమ్మెల్సీ కోడ్ ముగియగానే గ్రామ పంచాయతీల ఏర్పాటుకు జిల్లా పంచాయతీరాజ్ అధికారి ద్వారా ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు ఇందుకు సంబంధించి తాత్కాలికంగా రాచర్ల బాకురుపల్లె సేవాలాల్ తండాలలో భవనాలను కూడా పరిశీలించి ఏర్పాటు చేశారు ఇదే వారంలో కొత్త గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రజాప్రతినిధులతో ఉంటుందని అన్నారు దీనితో ఎల్లారెడ్డిపేట మండలంలో గ్రామ పంచాయతీల సంఖ్య 26 కు చేరుకోవడం జరిగిందన్నారు రెండు గ్రామపంచాయతులు అదనంగా ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అక్కడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు షేక్ గౌస్ బాయ్ నాయకులు బండారి బాల్రెడ్డి ఉన్నారు.

# హజ్రత్ షేర్ అలిబాబా దర్గా అభివృద్ధికి కృషి చేయండి

**-నూతన అధ్యక్షుడు వాజిద్ అలీకి ప్రొసీడింగ్ అందించిన గులాం అహ్మద్ హుస్సేన్**

**-ఎమ్మెల్యే సహకారంతో దర్గాలో మౌళిక వసతుల కల్పనకు కృషి**

**-దర్గా నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ**



**చురకలు ప్రతినిధి,తిమ్మాపూర్, మార్చి 13 :** హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధికి, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అండదండలతో అహర్నిశలు కృషి చేయాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా దర్గా అభివృద్దే, ధ్యేయంగా కమిటీ సభ్యులు పనిచేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచించారు. గురువారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నూతన దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీకి,గులాం అహ్మద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ద్వారా వచ్చిన అధికారిక ప్రొసీడింగ్సు (ఎఫ్ఎన్04/కెఎంఎన్ఆర్/ఎంపీ/2020/ జెడ్-ఐవి) అందజేశారు. ఈకమిటీ యొక్క కాలపరిమితి 3సంవత్సరాలు ఉంటుందన్నారు. గతంలో ఉన్నటువంటి కమిటీ అధ్యక్షుడు చేసినటువంటి తప్పులను నూతన కమిటీ పాలకవర్గం సరిదిద్దాలన్నారు. స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీల కృషితో, వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈవోల సహకారంతో నూతన కమిటీ పాలకవర్గం ఏర్పడి, ప్రొసీడింగ్ వచ్చిందన్నారు. అక్రాంతమైన దర్గా భూమిని ప్రభుత్వ సహకారంతో, ఎమ్మెల్యే కృషితో న్యాయపరంగా భూమిని దర్గా పరమయ్యేట్లు సాధించాలన్నారు. దర్గా కమిటీ నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పన కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో కృషి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబుకు, పొన్నం ప్రభాకర్ కు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికి, ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ కు, వక్ఫ్ బోర్డు సీఈఓకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీకు, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇర్ఫాన్ మొయినుద్దీన్, ఆయుబ్ ఖాన్, సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, యూసుఫ్ మీర్జా, సలీం, అలీ షేక్, ఎం.ఏ ఫహీం, మూసా షేక్, మౌలాన అలీముద్దీన్ నిజామీ, ఎంఏ సలాం, లయిఖ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పోషించని కొడుకులపై ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :** పోషించక, వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు కొడుకులపై మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య (75,) నిమ్మ భూమక్క (73) అనే వృద్ధ తల్లిదండ్రులు గురువారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వెళ్ళగా ఆయన సాయం తో ఆర్డీవో కు తమ గోడు వినిపిస్తూ విలపించారు. తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు మాడ రాజరెడ్డి,చిన్న కొడుకు నిమ్మ వెంకటేష్ లకు చెరి 2 ఎకరాల 12 గుంటల భూములు పంచి ఇచ్చానని,అంతే కాక చెరి ఒక ఇల్లు కట్టించానని,తల్లిదండ్రుల మయిన మాకు మాత్రం వారి నివా సాల్లో చోటివ్వలేదని,చిన్న కొడుకు ఇంటి ముందున్న చిన్న గది లో ఉంటున్న తమకు ఇద్దరు కొడుకులు తిండి పెట్టడం లేదని,చక్కెర,బీపీ. వ్యాధులతో బాధలు పడుతున్నామ న్నారు. మా పేరిట ఉంచుకున్న 26 గుంటల భూమిని మేము సాగు చేసుకోనీయ కుండా ఇద్దరు కొడుకులు అడ్డుకోవడమే కాకుండా మాకు గ్రామ పెద్ద మనుషుల ముందు ఇద్దరు కొడుకు లు కలిసి ఏడాదికి రూ.50 వేలు పోషణ,వైద్య ఖర్చుల కింద ఇస్తామని ఒప్పందం కాగా డబ్బులు ఇవ్వాలని అడిగితే తీవ్రంగా మా భార్యాభర్తలను కొడుతున్నారని ,మా పేరిట ఉన్న భూమిని సైతం సాగు చేసుకొనకుండ ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్న పరిస్థితిలో అనారోగ్యంతో బాధలు పడుతున్న తాము పోషణ, వైద్య ఖర్చుల కోసం పలు ఇబ్బందులు పడుతున్నామని,మా ఇద్దరు కొడుకుల నుంచి చెరి రూ.25 వేలు ఇప్పించాలని, మా పేరిట ఉన్న 26 గుంటల భూమిని మేమే సాగు చేసు కునేలా మా ఇద్దరు కొడుకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు. ఆర్డీవో వెంటనే స్పందించి కనికరం లేని ఆ ఇద్దరు కొడుకులపై వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు,వారికి నోటీసులు జారీకి ఆదేశించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని,విస్మరిస్తే జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆతల్లిదండ్రులవెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కాన్సిలియేషన్ అధికారి హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ,ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోలీ వేడుక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం ముందస్తు హోళి వేడుకలు నిర్వహించారు. ఉపా ధ్యాయులతో కలిసి విద్యార్థులు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. హోలీ రోజున పాఠశాలకు సెలవు ఉండడంతో ముందస్తుగా ఈ వేడుక జరుపు కున్నట్లు వారుతెలిపారు. పాఠశా ల ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్య, ఉపాద్యాయులు, సతీష్ కుమార్,సునీత,విద్యార్థు లు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**-డే కేర్ సెంటర్లో పండ్ల పంపిణీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 13 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రామాయణ రచయిత్రి కవయిత్రి మల్లమాంబ 585 వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. డే కేర్ సెంటర్లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షులు సింగారం దేవరాజు, సంఘ పెద్దలు దరిపెల్లి రమేష్, రాపోలు బాబు, యాసరేని రాజు అరికాల బిక్షపతి, కిష్టయ్య, బాలయ్య, మధు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ బి గితే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసారు.

## వైభవంగా నాగపెల్లి లక్ష్మినార సింహుడి "గిరిప్రదక్షిణ"



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట నాగపెల్లి లక్ష్మీ నారసింహాస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగం గా గురువారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం లక్ష్మీ సమేత నారసింహుడి ఉత్సవ మూర్థుల నుఅలంకరించిపల్లకిలోఆశీనుల ను చేసి భక్తిపారవశ్యంతో, మేళ తాలాలతో, భజనలతోఅత్యంత వైభవంగా "గిరిప్రదక్షిన" చేశారు. స్వామివారి గిరిపదక్షిణలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గత నాలుగురోజులుగా ఆలయ ప్రాంగణంలోహెూమాలు,అభిషేకా లు, ప్రత్యేక పూజాలతోవేదంపం డితులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లోచివరిరోజు శుక్రవారం స్వామి వారి రథోత్సవం జాతర జరుగు తుంది. జాతర ఉత్సవంలో అధి క సంఖ్యలోభక్తులు పాల్గొననుం డడంతో తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటి చైర్మన్ అజయ్,ధర్మకర్తలు, వేద పండితులు,ఆలయఅర్చకులు,పుర ప్రముఖులు, భక్తులు పాల్గొ న్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్దపీట

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్య క్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన నిర్మాణ పనులకు గురువారం స్థల పరిశీలన చేశారు. జగిత్యాల రూరల్ మండలం హనుమాజీపేట్ బాలపెల్లి గ్రామాల మధ్య 31 లక్ష 50 వేలతో నిర్మించ నున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దావకానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరయ్యాయని, జగిత్యాల జిల్లా నేడు మెడికల్ హబ్ గా మారిందన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయడానికి కృషిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించ దానికి కృషి చేస్తున్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు అవసరమైన క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి అయిందని, గ్రామస్తులు పల్లె దావఖానా ద్వారా టీకాలు వేసు కోవాలని, సేవలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. వెల్దుర్తి గ్రామంలో పశువుల దవాఖానా అభివృద్ధికి 12 లక్షలు మంజూర య్యాయని, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 320 పడకల ఆసుపత్రికి పూర్తి చేయడానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో రహదారి అభివృద్ధి పనులకు 104 కోట్ల వరకు నిధులు మంజూరయ్యా యని, 38 కోట్లతో గ్రామీణ రహదారులు, 15.5 కోట్లతో బీటీ రోడ్ల రెన్యువల్ ,30 కోట్లతో ఈజీఎస్ రోడ్లు, 10కోట్లతో ఎస్సీ సబ్ ప్లాన్, 10 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల సైతం మంజూరు కానున్నాయన్నారు. 15.5 కోట్ల బీటీ రెన్యువల్ రోడ్లు మంజూరు అయ్యాయన్నారు. అభివృద్ధి పనులకు ఇసుక కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రంగానికి విషయాన్ని తెలపడం జరిగిందని ఇసుక కొరత లేకుండా చూస్తామన్నారు. గ్రామాలలో అంబేద్కర్ సంఘానికి స్థలం ఉన్నట్లయితే నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి, దశరథ రెడ్డి, బాల ముకుందం, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, విక్రమ్, రమణ రెడ్డి, కృష్ణ, అంకం సతీష్, నరేష్, రాం శంకర్, ప్రవీణ్ రావు, మోహన్ రెడ్డి, వెంకటేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** తెలంగాణ ఆడబిడ్డల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ జాగృతి అధినేత్రి, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జగిత్యాల ధరూర్ క్యాంపులో గల కోదండ రామాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం మాతా శిశు హాస్పిటల్ లో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి జరిగిందంటే ఎమ్మెల్సీ కవితతోనేనని అన్నారు. ఇల్లు లేని వారి కోసం ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక చొరవతో జగిత్యాల పట్టణానికి 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించారని, కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్క కుల సంఘానికి గాని గ్రామాలలో రోడ్లు సిసి డ్రైన్లకు గాని ఆలయాలకు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. ఇప్పటికీ జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నిధులు కూడా ఎమ్మెల్సీ కవిత వెచ్చించినవేనన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, రూరల్, అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రావు, తుమ్మ గంగాధర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ అవారి శివ కేసరి బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు వోల్లెం మల్లేశం, నాయకులు ఆనంద రావు, దామోదర్ రావు, గంగారెడ్డి, వెంకటేశ్వర్ రావు, నక్క గంగాధర్, నదేం శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, శివ ప్రసాద్, వేణు మాధవ్, శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, షఫీ, సన్నిత్ రావు, హరీష్, ముత్తయ్య, మోహన్, రాజు, ప్రశాంత్, రమేష్, ప్రణయ్, భగవాన్, శేఖర్, మహేష్, ఎద్ద లక్ష్మీ, స్పందన, లక్ష్మి, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 13 :** వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఎబివిపి నాయకులు మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మారుతి మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యా రంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుం దన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి15 శాతం నిధులు కేటాయించి చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కార్యదర్శి మంగళపల్లి మారుతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభు రాజ్, నిఖిలేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన యువతికి సన్మానం



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 13 :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా ఎంపిక కాగా, గురువారం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువు లో రాణిస్తూ పట్టుదల, నిరంతరం కృషి తోనే నవ్య ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలిగా గెజిటెడ్ ఉద్యోగం సాధించిందని కొనియాడారు. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ నవ్య భవిష్యత్తు లో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ అల్లూరి ఆదిరెడ్డి, నాయకులు నాయిని సురేష్ గౌడ్, ఎగ్యారపు వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖాజా ముస్తక్ హుస్సేన్, బట్టు గంగాధర్, నవ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన ఎస్ పి అఖిల్ మహాజన్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన ఎస్పీ అఖిల్ మహాజన్ ను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శాలువా కప్పి సన్మానించారు.

## కన్న కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో కన్న కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించిన మేకల స్వామి అనే వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. ఈ కేసును విచారించిన జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ గురువారం నిందితుడైన మేకల స్వామికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పిపి చీటి రామకృష్ణరావు, విచారణాధికారి చిరంజీవి, సిఎంఎస్ ఎస్ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## దూషించిన కేసులో వ్యక్తికి జరిమానా

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :** గొల్లపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఎరవేణి రమేష్ పై అదే గ్రామానికి చెందిన ఎండి.నజీర్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ దూషించగా నజీర్పై గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈ కేసును విచారించిన సెకండ్ క్లాస్ అడిషనల్ మేజిస్ట్రేట్ వినీల్ కుమార్ గురువారం నిందితునికి రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## చెల్లని చెక్కు ఇచ్చిన మహిళకు జైలుశిక్ష

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 13 :** చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఓ మహిళకు 3 నెలల జైలు శిక్ష, రూ.60వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన బత్తుల చిన్నయ్య 2017లో బోదాసు లింగమ్మ అనే మహిళకు రూ.85వేలు అప్పుగా ఇచ్చి గ్యారెంటీగా చెక్కు తీసుకున్నాడు. ఒప్పందం ప్రకారం సరైన సమయంలో ఆమె డబ్బులు చెల్లించకపోవడంతో చిన్నయ్య చెక్కును బ్యాంకులో జమ చేయగా ఆ చెక్కు బౌన్స్ అయింది. 2017లో కేసు నమోదు కాగా ఫిర్యాదుదారునికి నెలరోజుల లోపు రూ.1,45,000 చెల్లించాలని, లేనిపక్షంలో 3 నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

**-ఇద్దరు వ్యక్తుల అరెస్టు... రిమాండ్‌కు తరలింపు..**

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** విదేశాల్లో ఉద్యోగం ఇప్పి స్తామని మోసం చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన దేశెట్టి రాకేష్ అనే వ్యక్తి జగిత్యాలలోని మల్లికార్జున మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో అల్లెపు వెంకటేష్ అనే వ్యక్తి విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పగా రూ.3లక్షల 50వేలను 2022లో ఇచ్చాడని, 2023 ఆగస్టులో దేశెట్టిరాకేష్ ను ఆర్మీనియా దేశానికి ఉద్యోగం నిమిత్తం పంపించగా అక్కడ ఉద్యోగం లేకపోవడంతో 2023 నవంబర్ ఇబ్బందులు పడి స్వదేశానికి వచ్చాడని తెలిపారు. దేశెట్టి రాకేష్ తాను చెల్లించిన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని కోరగా అల్లెపు వెంకటేష్ 2025 జనవరిలో రాకేష్ ను నమ్మించి బ్యాంకాక్కు తీసుకెళ్లాడని, బ్యాంకాక్లో సైబర్ క్రైమ్ చేసే ముఠాకు రాకేష్ ను అప్పగించడంతో ఇతరుల సహాయంతో ఇండియన్ ఎంబసీ సహకారంతో స్వదేశానికి వచ్చాడని, రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్లెపు వెంకటేష్, చల్ల మహేష్ లను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

# హెూలీ పండుగను సురక్షితంగా బాధ్యతతో జరుపుకుందాం

## -కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 13 :** నేడు జరుపుకోనున్న హెూలీ పండుగను సురక్షితంగా మరియు బాధ్యతతో జరుపుకోవాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలకు కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు, పోలీసుశాఖ తరపున కొన్ని సూచనలు జారీ చేసారు. చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించండి. నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందాం. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరంగా పరిగణించబడుతుంది. మద్యం సేవించి వాహనం నడపకండి. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం. ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో (మీ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబంలో కూడా) విషాదం నింపవచ్చు. ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, ట్రిపుల్ రైడింగ్ వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించబడదు. ప్రజాస్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. మర్యాదగా వ్యవహరించి, ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకుందాం. హెూలీ పండుగ జరుపుకున్న అనంతరం నదులు, చెరువులు, కుంటలు వద్ద స్నానాలకు వెళ్లడం, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు పొంచివుండి వాటిల్లో స్నానాలను ఆచరించే క్రమంలో ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్బలున్నాయని గుర్తెరిగి వీలైతే వెళ్ళకపోవడమే మంచిదని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో పోలీసుశాఖ వారి అత్యవసర ఫోన్ నంబర్ 100 కు డయల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. శాంతిభద్రతలకు భంగం కలిగించినా, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా తీవ్రంగా పరిగణించబడుతుంది. ఈ హెూలీ పండుగ ప్రేమ, ఐక్యత, మరియు సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఐక్యత, శాంతి మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పటిష్ట చర్యలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :**

రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటు న్నామని జగిత్యాల సర్కిల్ సూపరిం టెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. గురువారం జగిత్యాల డివిజన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ ద్వారా 100 కేవిఏ 3పీహెచ్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించి వినియోగదారులకు విద్యుత్ భద్రతా మరియు పొదుపు సూచనలు, రైతులకు మోటార్ల వద్ద కేపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాలు వివరించారు. రాబోయే వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కై అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం గొల్లపల్లి సబ్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం జగిత్యాల డి ఈ గోపికృష్ణ, సివిల్ ఏడీఈ అనుప్, గొల్లపల్లి ఏడిఈ వరుణ్ కుమార్, గొల్లపల్లి ఏ ఈ రాకేష్ కుమార్, గొల్లపల్లి విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమెరా 100 పోలీసులతో సమానం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 13 :** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల తో సమానమని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహరెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మరియు గ్రామంలో ఉన్న ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని సూచించడంతో ధర్మపురి పట్టణంలోని మౌసల్ల మస్జిద్ లో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రత పరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి మరియు ప్రార్ధన మందిరాలలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నేరాలను అరికట్టే చర్యల్లో భాగంగా అందరూ తమ పరిసర ప్రాంతాల్లో మరియు ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన ముస్లిం పెద్దలు అలిమోద్దీన్, జైనోద్దీన్, కుతబొద్దిన్ లను సిఐ అభినందించారు. ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సలీమొద్దీన్, కానిస్టేబుల్ రమేష్ నాయక్, రాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 13 :** మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ మరియు పెన్నులను పంపిణీ చేశారు తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపద్యాలు కోట ప్రభాకర్ మరియు అధ్యాపక బృందం నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు శ్రీనివాస్ , గొల్లపల్లి రాజెంధర్, డబ్బ గంగారెడ్డి, తేలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 13 :** మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటి ఆద్వర్యంలో ఊరి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన అగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం కొత్తగా గ్రామ దేవతల విగ్రహాలను పోతరాజుల విన్యాసాలు, పూజల మధ్య ఊరేగింపుగా వెళ్లి అనంతరం భక్తితో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను

# కూలీలు సద్వినియోగం చేసుకోవాలి



## -జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 13 :** జాబ్ కార్డులు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. గురు వారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల హాజరు నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం తొందరగా పనులకు రావాలని కూలీలకు సూచించారు. జిల్లాలో మార్చి 31 వరకు 4 లక్షల పని దినాలు చేయాలని టార్గెట్ ఉందని జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులకు రావాలన్నారు. ఫారం ఫండ్, నీటి నిల్వ కందకాలు, పర్క్యులేషన్ ట్యాంక్ హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంలో వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మా, ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

# ప్రజా నాయకురాలు ... ఎమ్మెల్సీ కవిత...



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 13 :** రాష్ట్రంలో లక్షల గొంతు కలను ఏకం చేసి తెలంగాణలో ఉద్య మాన్ని ముందుండి నడిపి మహిళలలో మణిపూసగా.. ప్రజా నాయకురాలుగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత నిలి చారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినోత్సవ వేడుకలు జాగృతి, బారాస ప్రజాప్రతినిధులు రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్, మండలం లోని ఇటిక్యాల్, అల్లీపూర్, భూపతిపూర్ తదితర గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళా విభాగంలో ప్రత్యేక పాత్ర పోషిస్తూ మహిళలు ఉద్యమంలో పాల్గొనేలా ఆదర్శంగా నిలిచిందన్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతూ ప్రజా నాయకురాలుగా నిలిచారన్నారు. అనంతరం రాయికల్ పట్టణ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను, జాగృతి ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమంలో, రాయికల్ ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, నాయకులు ,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, వల్లకొండ మహేష్, మారంపెల్లి సాయి కుమార్, కన్నక మహేందర్, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎలుగందుల ఉదయశ్రీ, మారం పెల్లి రాణి, జాగృతి రాష్ట్ర నాయకులు గనవేణి మల్లేష్ యాదవ్, మండల బాధ్యులు నజీర్, నాయకులు రత్నాకర్ రావు, రాజలింగం, కొల్లూరి వేణు, రాజేందర్ గౌడ్, ఇంతియాజ్, శ్రీరాముల సత్యనారాయణ, ప్రతాప్ రెడ్డి, సుతారి తిరుపతి, బాబా, అలుపట్ల లక్ష్మణ్, భూక్య లక్ష్మీ, జలపతిరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.